17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 4 జనవరి 2024 | పేజీలు : 10

## అయ్యప్ప సేవలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



2లో

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా శశాంక నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఏడాదిలో నలుగురు కలెక్టర్లు మార్పు
- కొత్త కలెక్టర్ ముందు అనేక సవాళ్లు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 03) : రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా 2013 ఐఏఎస్ బ్యాచ్కి చెందిన కె.శశాంక బుధ వారం నాడు నియమి తుల య్యారు. ప్రస్తుతం మహ బూబాబాద్ జిల్లా కలెక్టర్గా వ్యవహరిస్తున్న ఆయనను రంగారెడ్డి జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వు లు జారీ చేసింది. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. ఆయన స్వస్థలం పూర్వ నల్లగొండ జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల. మేనమామ సొంతూరైన బిజులావురం వద్దే ఉండి మోత్కురులో టెన్త్ వరకు చదువుకున్నారు. ఆయన సతీమణి సింధూశర్మ ఐపీఎస్గా పని చేస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో కేవలం ఏడాది కాలంలోనే నలుగురు కలెక్టర్లు మారడం విశేషం. మిగతా 2లో

### మూడు వేల కోట్లతో
## వికారాబాద్ అభివృద్ధికి కృషి...

- ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





కోటపల్లి, బంటారం, మేజర్‌న్యూస్ (జనవరి03): 3 వేల కోట్లతో వికారాబాద్ నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని అంగుళాలతో అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందించే దిశగా ప్రభుత్వం అడు గులు వేస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

బుధవారం వికారాబాద్ జిల్లా బంటారం మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని కోటపల్లి, బంటారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెర వేర్చేం దుకు సిద్ధంగా ఉందన్నారు. మిగతా 3లో

## పీర్జాదిగూడ శ్రీకర ఆస్పత్రిలో దారుణం

- వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి
- అందుబాటులో లేని సంబంధిత వైద్యులు
- వరుస ఘటనలతో బెంబెలేత్తుతున్న ప్రజలు



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 03): ఆస్పత్రిలో చేరితే ప్రాణాలు పోయిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో మంగళవారం నాడు రాత్రి చోటు చేసు కుంది. మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా, బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన మండల వెంకటేష్ గౌడ్ (45) డిసెంబరు 30న కెపాల్ వద్ద ద్విచక్ర వాహనం వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్వీ చక్ర వాహనం డీకోనడంతో కూడి భుజం విరగ డంతో పీర్జా దిగూడ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకర హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. మిగతా 3లో

## తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ పార్టీ

### ఆరోపణలు చేసిన కప్పాటి పాండురంగా రెడ్డి



రంగారెడ్డి ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ మోసపూరిత హామీలంటూ ఆరోపణ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఆత్మస్తుతి చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సూచిం చారు. బుధ వారం కందుకూరు పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నో ఉద్యమాల ఫలితంగా చివరకు 2014 జూన్ 02న 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించిం దన్నారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షల మధ్య ఉద్యమ పార్టీ నాయకుడిగా కేసీఆర్ కు అధికారం అప్పగిస్తే, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ఖజానాను లోటు బడ్జెట్ రాష్ట్రంగా అత్యంత దిగువకు దిగజార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. అబద్దపు పునాదుల మీద ఎదిగిన బీఅర్ఎస్ ప్రభుత్వ పాలన పదేళ్ల రాజ్యం- ప్రగతి పూజ్యంగురువింద రీతి- బిఆర్ఎస్ నీతిప్రజలు ఛీ కొట్టినా మార్పేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 రోజులు కాలేదు. అయినా ఆరు గ్యారంటీలతో పాటు మెనిఫేస్టోలో పెట్టిన హామీలను అమలు చేసేందుకు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో ప్రజలవద్ద దరఖాస్తులను తీసుకుని వాటిని అమలు చేయాటానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందన్నారు. అయినా బీఆర్ఎస్ నాయకులు గృహనిర్మాణం ఏది ? మిగతా 2లో

## అధికారుల్లో 'బదిలీ' టెన్షన్

- గత బీఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాసిన అధికారులపై వేటు..!
- త్వరలో పలు శాఖల అధికారుల బదిలీ..?



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03): వికారాబాద్ నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో వికారాబాద్‌లోని కొందరు అధికారులకు టెన్షన్ మొదలైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏకపక్షంగా వ్యవహరించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వికారాబాద్ నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాసిన అధికారులు పెద్ద ఎత్తున బదిలీ కానున్నట్లు ప్రచారం జరుగుతుంది. మిగతా 3లో



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03): ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ కే.ఉషారాణి..



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03): శ్రీనివాస్ నగర్ కాలనీ సభ్యులకు లోక కళ్యాణార్థమై అయోధ్య రాముల వారి అక్షింతలు ప్రతి గడపకు అందించామని నగేష్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ పార్టీ

**మొదటిపేజీ తరువాయి...** రైతు రుణమాఫీ ఏది ఉద్యగ నియామకం ఏది అని అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు మీ యొక్క నీతులు అడిగే ముందు వెనకాల తిరిగి చూడాలి మీరు చెప్పిన ఇచ్చిన హామీలు10 సంవత్సారాలు అయిన ఇంటికో ఉద్యోగం లేదు, నిరుద్యోగ భృతి లేదు దళిత బంధు లేదు, రెండు పడకల గదులు లేవు ,గృహ నిర్మాణం లేదు ఇలా అనేక హామీలకు దిక్కులేదన్నారు. అతి తక్కువ బడ్జెట్ తో లక్షల కోట్ల ఆస్తులు సృష్టించింది కాంగ్రెస్..లక్షల కోట్ల అప్పులు చేసి బీఆర్ఎస్ సృష్టించిన ఆస్తులు సున్నా బీఆర్ఎస్ నాయకులుకు అబద్ధాలే ఆయుధాలు.. వంచనలే సిద్ధాంతాలు..నాటకాలే వారికి తెల్సిన విద్యలు.. వారు ఇచ్చి తప్పిన హామీలకు లెక్కలేదు.. వారి కింకా అడిగే హక్కు లేదని తెలిపారు. ఈ తెలంగాణ ప్రజలు మరువరు మీరు పెట్టిన గోస.. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కూడా మీపై లేనే లేదు భరోసా.. ముక్కు నేలకు రాసినా.. పొర్లి పొర్లి దండాలు పెట్టినా.. మీ పాచికలు పారవని పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల్లో పరాభవం తప్పదని పాండురంగా రెడ్డి అన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా
# శశాంక నియామకం

**మొదటిపేజీ తరువాయి...**ఏడాదిలో నలుగురు కలెక్టర్లు

రెండేళ్లకుపైగా ఇక్కడ కలెక్టర్గా పని చేసిన అమయ్కుమార్ గత ఏడాది ఫిబ్రవరిలో మేడ్చల్కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కలెక్టర్గా బాధ్యతులు స్వీకరించిన హరీష్ కూడా ఇక్కడ ఎక్కువ కాలం కొనసాగలేక పోయారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయనపై కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో భారతీ హోళీ కేరిని నియమించింది. ఎన్నికలు సజావుగా నిర్వహించి ఎన్నికల కమిషన్పే ప్రశంసలు పొందింది. అయితే ధరణి దరఖాస్తుల క్లీయరెన్స్లో అజాగ్రత్తగా వ్యవహరించారనే ఆరోపణలపై కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆమెను ఇటీవల జీఏడీకి అటాచ్ చేసింది. అనంతరం ఆమె స్థానంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రుకు అధనపు బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఆయన స్థానంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్గా పని చేస్తున్న కె.శశాంకను నియమించింది.

## అయ్యప్ప సేవలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 03); 12వ డివిజన్ చింతల్కుంటలో స్థానిక కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వ హిం చారు. మహేశ్వరం నియో జక వర్గం లోని మీర్పేట్ మున్సి పల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొ రేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో బుధవారం తన నివాసం దగ్గర నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులు రాష్ట్ర మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అయ్యప్ప మహా పడిపూజ తీర్థప్రసాదాలు స్వీకరించి యావత్ తెలంగాణ ప్రజలందరూ అయ్యప్పస్వామి కృపా కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జటావత్ శీను నాయక్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, కొంతం విజయలక్ష్మి రాజు, కోఆప్షన్ సభ్యులు జంగయ్య గౌడ్, రవి నాయక్, అయ్యప్ప స్వాములు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద సంస్థను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) : విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్న తబ్లిక్ జమాత్ సమావేశాలను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సాహించడం ఎంతవరకు సమంజసమని బీజేపీ సీనియర్ నాయకులు కిచ్చంగారి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ ప్రభుత్వాలు దేశంలో ఇస్లామిక్ మతచాందస వాదంతో పాటు మిలిటెంట్ ఉగ్రవాద సంస్థలను పెంచి పోషిస్తోందన్నారు. అందుకు నిదర్శనం పూర్తిగా ప్రైవేట్ వ్యవహారమైన ఇస్తామిక్ అతివాద సంస్థ తబ్లిగ జమాత్ నిర్వహించే సమావేశాల ఏర్పాట్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ.2,45కోట్లు నిధులు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈనెల 6,7,8 తేదిల్లో వికారాబాద్ జిల్లా పరిగి కేంద్రంలో ఇజ్తేమా పేరుతో మూడు రోజుల సమావేశాలు నిర్వహిస్తుందని, ఈ తబ్లిగీ జమత్ ఈ సంస్థ సభ్యులు ఖురుజ్ పేరిట మతమార్పిడి పర్యటనలు చేస్తూ ఉంటారని చెప్పారు. నెలకు 10 రాత్రులు చొప్పున సంవత్సరానికి 120రోజులో మసీదులు, దర్గాల్లో ఉంటూ ముస్లీం యువతను ఆకర్శించటం వారికి బ్రెయిన్ వాష్ చేస్తూ మత చాందస వాదాన్ని నూరిపోస్తుందని మండిపడ్డారు. అలా చేస్తూనే ప్రతియేటా ఇజ్తేమా పేరిట వార్షిక సమావేశాలు నిర్వహిస్తారని, మూడు రోజుల పాటు జరిగే ఈసమావేశాలకు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది తబ్లిగీలు వస్తారని, తబ్లిగీ సంస్థ బోధనలు, మూల సిద్ధాంతాలు ముస్లీం యువతని ఇస్లామిక్ రాడికల్‌గ్రూపుల్లో చేరడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తాయన్నారు. పలు దేశాలకు చెందిన అంతర్జాతీయ వ్యవహారాలు పరిశీలకుల అంచన ప్రకారం అల్ ఖైదా, లష్కరే తోయిబా, జైషే మహ్మద్, ఐసీస్ వంటి అనేక ఉగ్రవాద సంస్థల్లో జాయిన్ అయ్యే మిలిటెంట్లలో 80శాతం మందికి పైగా తబ్లిగీ జమాత్ ప్రభావం ఉంటుంది. ప్రపంచంలోని 150 దేశాలల్లో 80మిలియన్ల వరకు అనుచరులతో ఇస్లామిక్ టెర్రరీజం వ్యాప్తికి ఓ వైప్‌లైన్ లాగా పనిచేస్తున్న తబ్లిగీ జమాత్‌ను ఇస్లామిక్ దేశాలైన ఇరాన్, సౌదీ ఆరేబియా, ఉజ్బేకిస్తాన్, కజెకిస్తాన్, తజికిస్తాన్, రష్యాలతో పాటు పలు ప్రపంచ దేశాలు నిషేదాన్ని విధించాయని అలాంటి సంస్థకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూ.2కోట్ల45లక్షలు ఏ ఉద్దేశ్యంతో కేటాయించిందని, ఇస్లాం మత వ్యాప్తితో పాటు ఉగ్రవాద భావజాలాన్ని పెంపొందించే ఒక మత చాందసవాద సంస్థకు నిధులు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయటపడిందన్నారు. తెలంగాణకు గానీ, దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్న తబ్లిగీ సంస్థ ప్రజాధనాన్ని దోచిపెట్టడం వెనుక ఉన్న శక్తులు ఎవరో తెలుపాలన్నారు.

## ప్రజాపాలనకు హాజరైన జిల్లా అదనపు కలెక్టర్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 3): ప్రజా పాలనను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆకస్మికంగా పర్యటించి ప్రజా పాలనలో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని 22,23 వార్డులలో జరుగుతున్న ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల సంక్షేమ పథకాల దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ బాలుర పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, కమిషనర్ రవీంద్ర సాగర్, ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు బర్ల మంగా జగదీష్, ఆకుల మమత, నీలం శ్వేతా బాలు, నీలం భాను, సుల్తానా బేగం మక్బూల్, ప్రజా ప్రతినిధులు, నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి అక్షింతల వితరణ ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 03);బి ఎం సి లో వినాయక హిల్స్ ఫేస్ టు శ్రీ రాముడి అక్షింతల వితరణ ప్రారంభం చేశారు.మహేశ్వరం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక హిల్స్ ఫేస్ టు కాలనీలో అయోధ్య రామయ్య పూజిత అక్షింతల వితరణ ప్రారంభం అయ్యింది. బుధవారం నాడు సన్నాయి భాజా భజంత్రీ లతో కాలనీవాసులు కాలనీ సోదరులు భక్తితో వచ్చి అక్షింతలు స్వీకరించి హనుమాన్ దేవాలయం వినాయక హిల్స్ ఫేస్ టు పలు కాలనీలు లో ఇంటింటికి అయోధ్య రాముని అక్షంతల వాటిని సాయంత్రం భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట బిజెపి ఉపాధ్యక్షుడు శివారెడ్డి మహిళలు కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు

### మహిళా విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన జ్యోతి బాయ్ పూలే



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 03); మహిళా విద్యకు విశేష కృషి చేసిన మహామనిషి సావిత్రి జ్యోతిరావు పూలే అని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దాసరి బాబు అన్నారు. బుధవారం నాడు సావిత్రి జ్యోతిరావు పూలే 193వ జయంతినీ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త రచయిత్రి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఇదే ఆమెకు మనం ఇవ్వగలిగిన ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం అధ్యక్షులు రఘు, రాములు, నాగరాజు, ఉమేష్, దయాకర్, రవి, ప్రభాకర్, రాకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు దాసరి అరవింద్, దేవేందర్, మల్లికార్జున్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ శ్రీకర ఆస్పత్రిలో దారుణం

**మొదటిపేజీ తరువాయి...**


వెంకటేష్ గౌడ్ (ఫైల్ ఫోటో)

వైద్యులు పరీక్షించిన అనంతరం భుజానికి సర్జరీ అవసరమని చెప్పడంతో జనవరి 1న వైద్యులు సర్జరీ చేశారు. ఐసీయూలో ఉండడంతో కుటుంబ సభ్యులను చూడనివ్వలేదు. జనవరి 2న రాత్రి 9:30 గంటల సమయంలో పరిస్థితి విషమించి చనిపోయినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. భుజానికి చేసిన సర్జరీలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వెంకటేష్ గౌడ్ చనిపోయాడని మృతుడి కుటుంబ సభ్యులు మీడియాకు తెలిపారు. సర్జరీ సమయంలో ఇచ్చిన మత్తు మందు వికటించడంతోనే మృతుడు కోమాలోకి వెళ్లడం జరిగిందని దీనంతటికి వైద్యుల అలసత్వమే కారణమంటూ బంధువులు ఆరోపించారు. జనవరి ఒకటవ తేదిన సర్జరీ జరిగితే రెండవ తేది రాత్రి 9:30 గంటల సమయంలో కుటుంబ సభ్యులను పిలిచిన వైద్యులు మృతుడి శరీరం వైద్యానికి సహకరించడం లేదని మేం బతికించే ప్రయత్నం చేస్తున్నామని ప్రాణాలపై నమ్మకం లేదని కుటుంబ సభ్యులతో బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని వాపోయారు.

**అందుబాటులో లేని సంబంధిత వైద్యులు...**

అందరికి అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని చెప్పిన ప్రకటనలు కేవలం ప్రచారానికి మాత్రమే సరిపోయాయి. మృతి చెందిన వ్యక్తికి ఏలాంటి వైద్యం అందించారో చెప్పేందుకు శ్రీకర హాస్పిటల్ యాజమాన్యం స్పందించకపోవాడం చూస్తుంటే ఆస్పత్రి నిర్వహకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు తెలుస్తుంది.

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ స్థానికంగా ప్రయివేటు స్కూల్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. అతని అన్న కూడా అనారోగ్యంతో మృతి చెందగా అన్న కుటుంబాన్ని పిల్లలను వెంకటేష్ గౌడ్ పోషిస్తున్నాడు ఇప్పుడు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వెంకటేష్ గౌడ్ మృతి చెందడంతో రెండు కుటుంబాలు రొడ్డున పడ్డారు. మా ఇంటికి పెద్ద దిక్కు ఇక లేదని తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**ఆస్పత్రుల్లో ఇలాంటి సంఘటనలు సహజం: జిల్లా వైద్య అధికారి నిర్లక్ష్యపు సమాధానం**

శ్రీకర హాస్పిటల్ లో మృతి చెందిన సంఘటనపై మేడ్చల్ జిల్లా విద్యాధికారి రఘునాథ్ ను వివరణ అడగ్గా ఆస్పత్రిలో చికిత్స కోసం వెంకటేష్ అనే వ్యక్తి జాయిన్ అయ్యాడని అతనికి ఆపరేషన్ చసే సమయంలో పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చి చికిత్స అందించగా అతను మృతి చెందడం జరిగిందని ఇలాంటి సంఘటనలు జరగడం సహజమేనని జిల్లా విద్యాధికారి సమాధానం ఇవ్వడం కొస మెరుపు.. అనంతరం మీడియా ప్రతినిధులు వివరణ అడగ్గా నాకు చాలా పని ఉంది తర్వాత ఫోన్ చేయండి అంటూ సమాధానం చెప్పాడు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే ఆగమేఘాల మీద వచ్చి సుడిగాలి పర్యటనలు చేయడం తప్పితే ఆస్పత్రులపై చర్యలు తీసుకున్న దాఖలాలు చాలా తక్కువ అనే చెప్పాలి.

## ఆరు గ్యారెంటీ హామీలను సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి


ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం.

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 03):
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి తెలిపారు. మండల పరిధిలోని పాత కోల్ కుంద కొత్తకోల్కుందా గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని జనవరి 6వ తేదీ వరకు అర్హులందరూ గ్రామసభలలో పాల్గొని దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దరఖాస్తులను స్వీకరిస్తూ దరఖాస్తులను నింపేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి, సర్పంచ్‌లు కొన్నింటి సురేష్, కరణం పార్వతమ్మ, ఏపీ ఓ శంక,ర్ ఆర్ ఐ రాజు, పంచాయతి కార్యదర్శులు సుమిత్ర, నర్సింలు, ఆయా శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మోదీ పాలనలో దేశం ప్రపంచంలోనే

# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది

### భారత్ వికసిత్ సంకల్ప యాత్రలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి





మేడ్చల్ మేజర్ న్యూస్ ( జనవరి 03): దేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ఈ సమయంలో, మనం వికసిత భారత్ సంకల్ప యాత్ర ను జరుపుకుంటున్నామని, 2008, 09 సమయంలో భారత్ ఆర్థిక వ్యవస్థని 5 బలహీన ఆర్థిక వ్యవస్థ లో ఒకటిగా చూసేవారని, ప్రధాని మోదీ సమర్థ పరిపాలన ఫలితంగానే బలమైన 5 ఆర్థిక వ్యవస్థ లలో ఒకటిగా నేడు దేశం నిలిచిందని కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రావల్ కోల్, సైదోని గడ్డ తాండ గ్రామ పంచాయతీలలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో మంత్రి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సమాచార డిజిటల్ వాహనాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పదేళ్ల పాలనలో భారత్ ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించిందని, దేశ ఆర్థిక పరిస్థితి మారుతోంది, దాని ఫలం ప్రతీ పేదవాడికి చేరువవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. తెలంగాణ కు అందించిన నిధుల గురించి మంత్రి మాట్లాడుతూ..,గ్రాంట్ ఇన్ ఎయిడ్ లో రాష్ట్రానికి రూ. 2.5 లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని, రహదారుల అభివృద్ధికి రూ. 93000 కోట్లు, రైల్వే ల అభివృద్ధికి గత 5 సంవత్సరాలలో రాష్ట్రానికి రూ. 4500 కోట్లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. వివిధ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి మరియు ప్రజలు నేరుగా వాటి నుండి లబ్ధి పొందేందుకు ఈ వాహనాలు దేశంలో తిరుగుతున్నాయి. ప్రజలు దీనిని మోడీ గ్యారెంటీ వాహనంగా పిలుస్తున్నారని ప్రహ్లాద్ జోషి అన్నారు.

# రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

### వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ వెల్లడి

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(జనవరి03):రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ తెలిపారు. బుధవారం ఆయన వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కొత్రెపల్లి మరియు 4వ వార్డు శివారెడ్డి పేట్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏక్కడ తప్పిదాలు జరిగాయో పరిశీలించుకు ని ఆ తప్పిదాలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా చూసుకోవాలని తెలిపారు. అదే విధంగా రానున్న ఎంపి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా పంచాయతీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ మద్దతుదారుల గెలుపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్.

# అధికారుల్లో 'బదిలీ' టెన్షన్

**మొదటిపేజీ తరువాయి...** గతంలో బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పని చేసిన అధికారులపై కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తుంది. పలు శాఖల అధికారులు బీఆర్ఎస్ పార్టీ నేతల కనుసైగల్లో నడుస్తూ ఏకపక్షంగా వ్యవహరించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవ్వరికి చెప్పుకోలేక అనేక అవమానాలు భరించిన సంఘనలు ఎన్నో ఉన్నాయి. ఒక మాజీ ఎమ్మెల్యే తన సన్నిహితులను, ఆయనకు అనకూలంగా పని చేసే అధికారులను ఏరికోరి ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పించారు. ఈ పోస్టింగ్‌ల విషయమై వికారాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి తెలిసిందే... దీంతో ఆ అధికారులు మాజీ ఎమ్మెల్యే కనుసైగలో విధులు నిర్వహించుకుంటూ ఇనాళ్లు కాలం గడిపారు. ఏరికోరి ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పించిన మాజీ ఎమ్మెల్యేకు అధికారులు ఆయన ఎలా చెబితే అలా తూచా తప్పకుండా పార్టీకి పని చేసే వారని వారిపై ఆరోపణలు ఉన్నాయి.

**పరోక్షంగా పార్టీకి పని చేసిన కొందరు అధికారులు..!**

వికారాబాద్ నియోజకవర్గంలో పలువురు అధికారులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా పని చేశారు. ఒక మాజీ ఎమ్మెల్యే కనుసైగల్లో కొంత మంది అధికారులు పని చేశారు. ఇందులో కొందరు పోలీస్‌లు, రెవెన్యూ అధికారులు, ఎంపిడిఓలు ఉన్నారు. ఇందులో కొందరు అధికారులు పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీకి సహకరించగా.. మరి కొందరు అధికారులు ప్రత్యక్షంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సహాయసహాకాలు అందించినట్లు వారిపై అనేక ఆరోపణలు ఉన్నాయి.

**పార్టీ కార్యకర్తల్లా పని చేసిన ఓ ఎంపిడిఓ..!**

వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన ఒక మండల ఎంపిడిఓ మాజీ ఎమ్మెల్యే గెలుపుకు అనేక రకాలుగా కష్టపడ్డారు. తన విధులను పక్కకు పెట్టి.. పార్టీ కార్యకర్తలా పని చేశారు. ఆ ఎంపిడిఓ మాజీ ఎమ్మెల్యే వెంటనే ఉంటూ అన్నీ తానై చూసుకున్నారు. తీరా ఆ ఎమ్మెల్యే ఓటమి పాలు కావడంతో ఆ అధికారి ఆశలు నిరాశలైయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు అతనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఆ ఎంపిడిఓతో పాటు మరి కొందరు ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై వేటు తప్పదని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

### మూడు వేల కోట్లతో

# వికారాబాద్ అభివృద్ధికి కృషి


ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రాంపూర్ గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు.

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంతో నిర్వహించే కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన వారు అందుబాటులో లేని ఎడల 4 నెలల తర్వాత దరఖాస్తులు తీసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. లబ్ధిదారులకు నష్టం కలగకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను యధావిధిగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మున్ముందు లక్ష 116 తో పాటు తులం బంగారం లేదా 1,60,000 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, గ్రామాల సర్పంచులు వెంకటేశం, మల్లయ్య, బంటారం సర్పంచ్ ఆలంపల్లి లావణ్య శ్రీనివాస్, జడ్పిటిసి సంతోష రాజు, మండల ప్రెసిడెంట్ వెంకటేశం, ఎంపిటిసి పద్మ వెంకటేశం, తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## -ఎంజేపీటీ మియాపూర్ చేవెళ్ల పాఠశాలలో పాల్గొన్న శైలజాఆగిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) : మహిళలకు విద్యాబుద్ధులు నేర్పి వారిలో చైతన్యం కల్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కృషి చేయాలని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్లలోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులతో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రి బాయి పూలే తన జీవితాన్ని మహిళల హక్కుల కోసం, బాలికల విద్య కోసం, సామాజిక దురాచారాలను రూపుమాపడం



కోసం అంకితం చేసిందని కొనియాడారు. సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నరసింహ, సీనియర్ ఉపాధ్యాయురాలు హేమలత, సంతోషి, సుమిత్ర, జగదీష్,పీటర్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేయాలి

**- నూతన సంవత్సర వేడుకలలో విద్యుత్ ఉద్యోగులు - ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిఈ,ఏడిఈ,ఏఈ,ఏఈఓలు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి03):విద్యుత్ ఉద్యోగ,కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు డి ఈ రాజారాం రెడ్డి, ఏడిఈ కేవీఎన్ రెడ్డి, ఏఈ ఎల్ వి సత్యనారాయణ, ఏఏవో చంద్రశేఖర్.కందుకూరు డివిజన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బుధవారం విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం ప్రతినిధులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యుత్ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని,కార్మికుల,సిబ్బంది కోసం పాటుపడాలని అన్నారు. కందుకూరు డివిజన్ లో 3 కోట్ల 25 లక్షలు ఉన్న బకాయిలను వసూలు చేసే బాధ్యత



మనందరిపై ఉందని తెలిపారు. అందుకోసం అందరూ కష్టపడి పని చేయాలని విద్యుత్ ఉద్యోగులకు సూచించారు. అనంతరం ఉద్యోగులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, రామనాథం, వెంకటేష్, ప్రభుదాస్, శ్రవణ్ కుమార్, యాదగిరి, విజయ్, రాజు, ఖాసిం, షాబుద్దీన్, బుచ్చిరెడ్డి, విద్యుత్ కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.

# గురుకుల పాఠశాల ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

## - ఉపాధ్యాయుల చేత గోడపత్రిక విడుదల
## - ప్రిన్సిపల్ కుకుంట్ల యాదయ్య

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 03):మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/జూనియర్ కళాశాల శంషాబాద్ లో ప్రిన్సిపల్ శ్రీ కూకుట్ల యాదయ్య నాయకత్వంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని, 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్ష కోసం గోడపత్రికను ఆవిష్కరించారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేయడానికి అర్హులైన..ఎస్సీ, ఎస్టీ, బీసి, జనరల్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు, ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష 11 ఫిబ్రవరి 2024న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగుతుందని, దరఖాస్తులను 6 జనవరి 2024 వరకు ఆన్లైన్లో సమర్పించే అవకాశం ఉందని




ప్రిన్సిపల్ తెలియజేశారు. తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలలో, ప్రభుత్వ కార్యాలయాలను, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని దర్శించి, అన్నిచోట్ల గోడపత్రికలను అంటించి విస్తృాఎత ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు మీ సేవ మరియు ఇంటర్నెట్ సెంటర్లో దరఖాస్తు చేసుకోవడానికి ఒక పాస్ ఫోటో. ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న సర్టిఫికెట్లు. బోనఫైడ్ .మొబైల్ నెంబరు ఫారం లో నింపాలని ఆయన కోరారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష. కార్యదర్శి. రమేష్ గౌడ్ పాచ్చ భాష**

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 03) మాజీ విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఆమె నివాసములో మర్యాదపూర్వంగా కలిసి నూతన శుభాకాంక్షలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్. పాచ్యా భాషా తెలిపారు. బుధవారం అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పైన ప్రజల పక్షాన. పార్టీ కోసం పనిచేయాలని కోరారు. కొత్త రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. లేనియెడల ప్రతిపక్షంగా ప్రజలకు అండగా నిలవలని బిఆర్ఎస్ పార్టీ నేతలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 03): సావిత్రి బాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, గంగాధర్ కలిసి సొంత నిధులతో విద్యార్థులకు పరీక్షలు అయ్యేంతవరకు అల్పాహారం సమకూర్చి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ ఎస్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్‌చౌహాన్, నాయకులు ఏర్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అయోధ్య రామయ్య అక్షింతలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 03): శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో అయోద్య నుండి వచ్చిన అక్షింతలు 2వ రోజున నేతాజీ కాలనీలో ప్రతి ఇంటికి మరియు కాలనీ అపార్ట్‌మెంట్‌లో ప్రతి ఇంటికి తిరుగుతూ అక్షింతలు ఇవ్వడం జరిగింది. ఈ నెల 22వ తేదిన అయోద్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు ఇంట్లో సాయంత్రం ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించి దీపావళి జరుపుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అద్యక్షులు బీరప్ప, బిజెపి సినియర్ నాయకులు బి. శివకుమార్, నాయకులు ఈ. నర్సింగరావు, బి.రవికాంత్‌రెడ్డి, కె.రవిందర్‌రెడ్డి, వినోద్, బిరప్ప, ప్రసాద్, నవీన్‌కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# అమనగల్లు ఎక్సైజ్ సీఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 3 :అమనగల్లు ఎక్సైజ్ సిఐ బద్య నాద్ చౌహన్ ను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో కె ఎన్ ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ బధ్య నాధ్ చౌహన్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైరాం నాయక్, రాజ్ కుమార్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో విజయవంతంగా ప్రజాపాలన..



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 03): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్లోని 3వ వార్డులో నిర్వహించగా ముఖ్యఅతిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం 5గ్యారెంటీలకు సంబంధించిన 814 ధరఖాస్తులు, ఇతర అవసరాలకు 465 దర ఖాస్తులు మొత్తం 1279 ధరకాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్, డిఈ. దివ్యజ్యోతి, ఎఈఈ. సాయిమౌనిక, సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రజల వద్దకే ప్రభుత్వం

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



కోట బాస్ పల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః ప్రజా పాలనతో ప్రజల వద్దకేజూ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరుజు మండల పరిధిలోని కోటా బాస్ పల్లి, మల్కాపూర్, కొత్లాపూర్, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్లాపూర్ కోట బాస్ పల్లి గ్రామాలలో గ్రామ సచివాలయాలను ప్రారంభోత్సవం చేశారు, నీ మల్కాపూర్ గ్రామంలో సిసి రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సమావేశంలో తాండూర్ శాసనసభ్యులు బియ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే మా ప్రభుత్వ పేర్కొన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకొని వారు అధికారులకు వారి సమస్యలపై అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని తర్వాత రోజుల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాసులు నింపడంలో ఇబ్బందులు ఎదురవుతున్న లబ్ధిదారులు గ్రామ పంచాయితీ సిబ్బంది వారి వివరాలను సమగ్రంగా నింపి అధికారులకు పంపడంలో సహకరించాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంద్, బిసి బంద్ , ఇతర పథకాలు ఆ పార్టీకి చెందిన కొందరికే మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. ప్రజాపాలన ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు నిరుపేదల అందేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంతో ప్రజలు విన్నవించే సమస్యలను పరిశీలించి పరిష్కారిస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా పరిపాలిస్తుందని వివరించారు. అభయ హస్తం పథకాల దరఖాస్తులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సంబంధిత ప్రత్యేక అధికారులను ఆదేశించారు. దరఖస్తులను ఉచితంగా అందిస్తున్నామనీ, దరఖాస్తులను జిరాక్స్ చేసి అమ్మకుండా జిరాక్స్ కేంద్రాల వారికి అవగాహన కల్పించాలని వినని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు ప్రత్యేక కౌంటర్ ద్వారా వారి దరఖాస్తు స్వీకరించాలని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ పథకాలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలో 2 గ్యారెంటీలను అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా పని చేసే మహిళా కుటుంబాలు నెలకు 3 వేల వరకు మిగులుతున్నాయని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితి 5 లక్షల నుంచి 10 లక్షల పెంచడం జరిగిందని, దీని ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. మహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృహజ్యోతి పథకాలకు ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్, జెడ్పిటిసి గౌడి మంజుల వెంకటేష్, తాండూర్ మండల వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి, పి ఎ సి ఎస్ సి డైరెక్టర్ రవీందర్ గౌడ్, కోట బాస్ పల్లి గ్రామ సర్పంచ్ నాగార్జున, కొత్లాపూర్ సర్పంచ్ సాయిలు, మల్కాపూర్ సర్పంచ్ విజయలక్ష్మి పండరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కోట బాస్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు వీరేందర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మొగులప్ప, గుర్రంపల్లి రాందాస్, రామచంద్రారెడ్డి గౌతాపూర్, బోయిని నరసింహులు, శ్రీశైలం, గోపాల్, ఎంపీటీసీ మాజీ రఘునాథ్ రెడ్డి, రవి సిందే ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## 5 గ్యారంటీ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్, డబిల్ పూర్, గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించి దరఖాస్తులను ఎలా నింపుతున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు అధికారులు తప్పనిసరిగా రసీదు అందించాలని, దరఖాసుదారులు ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామ సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని తెలిపారు. కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరి వద్ద నుండి చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రజలకు ఒక వరం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి
- ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః తాండూరు మండల పరిధిలోని సంగం కలన్ గ్రామంలో ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి ఎంపీఓ రతన్ సింగ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మండల ఎంపీపీ ఎస్ అనిత రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి తెలంగాణ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్దకే ప్రభుత్వం అనే నినాదంతో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మట్టి కల్పించాడని ఎంపీపీ సంఘం అనిత రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధి చెందలేదని ప్రజలకు కొత్త రేషన్ కార్డు గానీ, అందలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల ముంగిటికే ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వం ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి ప్రజల నుండి తీసుకోవడం జరుగుతాదని పేర్కొన్నారు, తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలకు అధిక నిధులు తీసుకువస్తామని పేర్కొన్నారు. 500 కి గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కొత్త రేషన్ కార్డులు అందించడం, మహా లక్ష్మి పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుయ్యాని అవినాష్ రెడ్డి, చైర్మన్ రవి గౌడ్ వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి, జెడ్పిటిసి గౌడ్ మంజుల వెంకటేష్, గ్రామ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, ఉప సర్పంచ్ అధికారులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి
- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్
- కేజీబీవీలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ఃసమాజంలోని ప్రతిఒక్కరూ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు...నేడు మహిళలు గొప్ప స్థాయిలో ఉన్నత శిఖరాలు అధిరోహించ గలుగుతున్నారంటే దానికి కారణం విద్యనే అని, ల విద్యాభివృద్ధి, వారి హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు. తన భర్త జ్యోతిభాపులేను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సావిత్రిబాయి పూలేను విద్యార్థినిలు స్ఫూర్తిగా తీసుకొని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిపిఓ సిబ్బంది ఎవరూ కూడా విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దు

- ఆఫీస్‌లో ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టవద్దు
- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి03)ఃడిపిఓ( డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ ) సిబ్బంది ఎవరూ కూడా విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి సూచించారు. బుధవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో డిపిఓ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు ఫైల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....డిపిఓ సిబ్బంది సమయపాలన పాటించి,ఆఫీస్‌లో ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టవద్దని తెలిపారు. ఏదైనా ముఖ్యమైన ఫైల్స్ విషయంలో ఉన్నత అధికారులతో సలహాలు, సూచనలు ఖచ్చితంగా పాటించాలి ఆయన తెలిపారు. పోలీస్ సిబ్బందికి సంబందించిన ఎలాంటి పిర్యాదులు కూడా పెండింగ్ లో పెట్టవద్దని,వెంటనే వారి పిర్యాదులను పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం కంట్రోల్ పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్పీ కోటిరెడ్డి డిపిఓ,కంట్రోల్‌కు సంబంధించి ఫైల్స్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి,ఎఓ జోతిర్మనీ,డిపిఓ సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు.

# బైరాగి గూడ నుండి నార్సింగ్‌కు వెళ్లే రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు భోగాల శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ నుంచి నార్సింగ్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు భోగాల శ్రీనివాస్ అన్నారు. బీజేఎంసీ కమీషనర్ శరత్ చంద్రతో కలిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, అంకం శ్రీనివాస్, తలారి ప్రేమ్ కుమార్, కొరివి గణేష్ పర్యటించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస్ మాట్లాడుతూ..

ఎన్నో సంవత్సరాల నుంచి రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ రోడ్డు మార్గం ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోడ్డు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. బైరాగిగూడ నుంచి నార్సింగికు వెళ్లే ప్రధాన రహదారి తమ ఆధీనంలో లేదని ఈ రోడ్డు రక్షణ శాఖ ఆధీనంలో ఉన్నదని తెలిపారు. ఈ రోడ్డు సమస్య పరిష్కారం కావాలంటే మున్సిపల్ శాఖ కమీషనర్ దాన కిషోర్, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని కమీషనర్ వెల్లడించారు. వారి నుంచి కేంద్ర రక్షణ శాఖ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరంబిజేయంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బైరాగి గూడ నుంచి నార్సింగ్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు సమస్య చాలా సంవత్సరాల నుంచి ఉన్నదని వెల్లడించారు. ఈ రోడ్డు సమస్య పరిష్కారానికి మంత్రి, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం సమస్య విన్నవిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ రోడ్డు సమస్యను పరిష్కారం అయితే వేలాదిమంది వాహనదారులకు ఊరట లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరె.శ్రీనివాస్, శివ, పరిసర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది

-సర్పంచ్ పెర్క వినోద మూర్తి -ఆరు గ్యారంటీల పథకాల దరఖాస్తుల స్వీకరణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 03) : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని సర్పంచ్ పెర్క వినోద మూర్తి అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సర్పంచ్ పెర్క వినోద మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ హామీలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ, పరిపాలనకు అధికారులు వారధిలాంటివారని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తేజ్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి శిరీష, వార్డు సభ్యులు కరుణాకర్ రెడ్డి, ఐలేష్ యాదవ్, గ్రామస్థులు అశోక్ గౌడ్, లక్ష్మణ్‌జీ, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, పరమేష్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

## ఎంపీడీవో .ఫారూఖ్ హుస్సేన్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్ తెలిపారు. బుధవారం కోనాపూర్, రాం నుంతల గ్రామపంచాయతీలో ప్రజా పాలన బహిరంగ సభ నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం నిర్వహించిన ప్రజా పాలనలో రాం నుంతల గ్రామపంచాయతీ నుండి 174, కోనాపూర్ గ్రామపంచాయతీలో నుండి 300 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో 638 దరఖాస్తులు వచ్చాయని ఒక్కరోజే మండలం మొత్తం 1112 దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ ఫారుక్ హుస్సేన్ తెలిపారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం

## బీజేపీ జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 3): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చేపడుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాణిక్యమ్మగూడకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వస్తున్న సందర్భంగా స్థలన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవిధంగా చూడలనే ఉద్దేశ్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మాధవాచారీ, మాజీ ఉపసర్పంచ్ భూపాల్ రెడ్డి, యాదయ్య, అంజనేయులు, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీడీవో నర్సింహులు, సిఐ ముని, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 03): భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సావిత్రిబాయి జయంతి పురస్కరించుకొని బుధవారం కాళోజి మానవ హక్కుల క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గూడూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ గారూ మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలకు, అస్పృశ్యత నివారణకి, నిమ్న జాతి అభ్యున్నతి కోసం సావిత్రి బాయి కృషి అనిర్వచనీయమైనదని కొనియాడారు. ఈ రోజు మహిళలు చదువు కొంటున్నారంటే సావిత్రి బాయి కృషియేనని వివరించారు. బాలికల కోసం ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయు రాలని, నేటి బాల బాలికలు కూడా ఆమె మార్గంలో నడిచి ఈ సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎండి.అయూబ్, గైడ్ టీచర్ ఎండి.బషీర్, మహిళా ఉపాధ్యాయురాలు మృణాళిని, ఓంకారం క్లబ్ ప్రెసిడెంట్ వైష్ణవి, ఎనిమిదవ తరగతి సెక్రెటరీ శ్రీమంత్, పదవ తరగతి అజీజ్, వర్షిణి, భాను శ్రీ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్లో.. బిల్లులు ఇవ్వండి

-జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేత

-గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లపల్లి నర్సింగ్ రావు... సామర్ది జగన్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 03: తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్స్ బిల్స్ ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు బొల్లెపల్లి నర్సింగ్ రావు. కార్యదర్శి సామర్థ్య జగన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బుధవారం అనంతరం మాట్లాడుతూ గత ఆరు నెలలుగా బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని జైంట్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో కాంటాక్ట్ తీసుకున్నవారు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మెస్ బిల్లులు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దుర్గని శ్రీనివాస్. జైన్ సెక్రటరీ నల్లని శ్రీనివాస్. సభ్యులు జగన్నాథ్. కోశాధికారి ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పాల్గొన్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనా కార్యక్రమంలో భాగంగా 18వ వార్డ్‌లోని శివాజీ యూత్ బిల్డింగ్ వద్ద ఏర్పాటుచేసి వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజాపాలన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్ చంద్ర, స్థానిక కార్పొరేటర్ శ్రీలత సురేష్ గౌడ్, మేనేజర్ వేణు గోపాల్ రెడ్డి. ఎస్ఈ శివానంద్, డిఈ యాదయ్య, ఎలక్ట్రిక్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా అధికారి శ్రీలత, సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : అయోధ్య రామాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రాములవారి అక్షింతలు పంపిణీ చేసి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన రామాలయ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం హైదర్‌షాకోట్ లోని ప్రతి ఇంటింటికి రాములవారి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు చేవెళ్ల నవీన్ రెడ్డి, పి ఎస్ మల్లారెడ్డి, గోపాల్, సూర్య, సీనియర్ నాయకులు చేవెళ్ల యాదిరెడ్డి, సదానంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం

## కాంగ్రెస్ నాయకులు రాములుయాదవ్.



ధరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు ,నాయకులు

మర్పల్లి మేజర్(న్యూస్‌జనవరి03)పేదల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ రహితంగా అర్హులైన ప్రతి పేద లబ్దీదారునికి ప్రభుత్వ పథకాలు అందుతా యని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములుయాదవ్,పట్లూర్ ఎంపిటీసి మహేష్, మాజీ సర్పంచ్ టి.సురేశ్,సర్పంచ్ నూరోద్దీన్,బూచన్‌పల్లి మాజీ సర్పంచ్ చంద్రన్న ఫసీలు పేర్కోన్నారు.ప్రజాపాలనలో భాగంగా బుధవారం నాడు జెంషడాపూర్‌లో ఎంపిడిఓ రాజమల్లయ్యఆద్వర్యంలో నాయకులు పాల్గన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అనికూడు, గూడు,అందరికి అర్హులకు అందివ్వబడుతాయని వారు తెలిపారు.సభాపతి ప్రసాద్‌కుమార్ ప్రజల మనిషని రాంత్రింబవళ్ళు ప్రజలకొరకే పాటుపడుతారని ఎవ్వరికి ఏలాంటి ఇబ్బందులున్న నేరుగా ప్రసాద్‌కుమార్‌ను కలిసిసమస్యలు చెప్పుకోవచ్చుననివారు సూచించారు.ఆరుగ్యారంటీలను అములు చేయడంలో ప్రభుత్వం అధికారులు కృషి సేస్తూన్నారనిఈకార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియేగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రజలు, నాయకులు ,అధికారులు పాల్గోన్నారు.

## అన్నోజిగూడలో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



శ్రీరాముడి అక్షింతలు పంపిణీలో పాల్గొన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 03) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయోధ్య రామయ్య అక్షింతల ప్రత్యేక పూజా కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని అనంతరం బిజేపి నాయకులతో కలసి ప్రజలకు శ్రీరాముడి చిత్రప టాలు, అక్షింతలు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, బిజేపి ఎస్టీ మోర్చ జాతీయ కార్యవర్గం సభ్యులు నానావత్ భిక్కునాథ్ నాయక్, నాయకులు శంకర్ రెడ్డి, బాల గోని చిన్న నర్సింహా గౌడ్, శంకర్ గౌడ్, కె.ఎం.రెడ్డి, రాదారం యాదగిరి, నల్లవెల్లి రమేష్, సత్యం, నానావత్ సురేష్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రోగ్రాం విద్యా బోధనకు ఆటంకం!

### పంచాయతీ, బస్ స్టేషన్ సమీపంలో విశాలమైన స్థలం ఉన్న.. పాఠశాలలో ప్రజాపాలన ప్రోగ్రాం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 03): తాండూరు మండల పరిధిలోని కరన్ కోట్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలంటే బస్టాండ్ చౌరస్తా, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో, నిర్వహించాలి కానీ ప్రజాపాలన ప్రోగ్రాం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించడం ఎందుకని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా పాలన ప్రోగ్రాం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడంతో విద్యార్థుల విద్య బోధనకు ఆటంకం కలిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

## పెండింగ్ చాలాన్లను 80 శాతం రాయితిని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఐ మధుసూదనారెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 03): పెండింగ్ చాలాన్లను 80 శాతం రాయితిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మధుసూదనారెడ్డి తెలిపారు. 80% రాయితీ టూవీలర్, త్రి వీలర్ వాహనాలకు 90 % రాయితీ ఆర్టీసీ బస్సులకు 60 % రాయితీ హెవీ వాహనాలకు ప్రకటించడం జరిగిందన్నారు. స్పెషల్ డ్రైవ్ లో వాహనాలపై గల పెండింగ్ చలాన్లు కట్టి క్లియర్ చేసుకోవాలన్నారు. కొద్ది రోజులు వరకు మాత్రమే ఉండే ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్ లను వెంటనే చెల్లించి క్లియర్ సూచించారు. చలాన్లపై ఇచ్చిన రాయితీల కాలం ముగిసిన తర్వాత వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉన్నచో వారి వాహనాలను సీజ్ చెయ్యడం జరుగుతుందన్నారు.

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి నూతన శుభాకాంక్షలు

### ఆర్అండ్‌బి డిఈ శ్రీధర్ రెడ్డి



కలెక్టర్‌కు బోకే అందజేస్తున్న ఆర్అండ్‌బి డీఈ శ్రీధర్ రెడ్డి.

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి03): వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని బుధవారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్‌లో ఆర్ అండ్‌బి డిఈ శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్లు, ప్రతిపాద నలు తదితర పనుల పురోగతిపై అర్ఆండ్‌బి డిఈ శ్రీధర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అర్ఆండ్‌బి జెఇ రవికుమార్ ఉన్నారు.

## ఎలక్ట్రిసిటీ డిఈకి నూతన శుభాకాంక్షలు

### విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి03) :వికారాబాద్ విద్యుత్ సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో వికారాబాద్ ఎలక్ట్రిసిటీ డిఈ సంజీవ్‌లును కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ విద్యుత్ సర్కిల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ , నాయకులు మధుసూదన్ రెడ్డి, సిహెచ్ కృష్ణ, శ్రీకాంత్, రవీందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03):కుల్కచర్ల మండల కేంద్రంలోని కరణం వెంకట్ రావు మెమోరియల్ హై స్కూల్లో మహిళ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.స్త్రీల విద్యాభివృద్ధి, వారి హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు. తన భర్త జ్యోతిభాపులేను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'కడా' ప్రత్యేకాధికారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 3): కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కుంచాల వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, యం.వెంకటేశం, అరబ్ రమేశ్, జీ.రాము, కృష్ణంరాజు, కృష్ణ, బాబు, గోపాల్ తదితరులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొడంగల్ మున్సిపల్‌లోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకాధికారికి వివరించారు.

## ఆధ్యాత్మిక చింతన ద్వారానే మనిషికి ప్రశాంతత

### మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 3): ఆధ్యాత్మిక చింతన ద్వారానే మని షికి ప్రశాంతత ఏర్పడుతుందని కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. బుధవారం కొడంగల్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ దేవత ఊరడమ్మ ఆలయ పునర్ నిర్మాణం, బొడ్రాయి ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మనిషి ఎదుటి మనిషితో ప్రేమగా ఉండాలని, ద్వేషం మనసులో ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవడంతోపాటు దురలవాట్లు దూరమవుతుయన్నారు. భక్తి ద్వారా మనిషికి ముక్తి లభిస్తుందన్నారు. కార్యక్రమం లో నాయకులు జీ.రాంరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే మర్పల్లికి రానున్న సభాపతి ప్రసాద్ కుమార్

### అందరు ఆహ్వానితులే, పార్టీ అద్యక్షుడు, రవిందర్.



మర్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి03)మ్యేల్యేగా గెలిచి అసెంబ్లీ సభాపతిగా ఎన్నికైనతర్వాత మొట్టమొదటి సారిగాస్వంత మండలానికి సభాపతి జి.ప్రసా ద్కుమార్‌గురువారం రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు యు.రవిందర్ ఓప్రటనలోతెలిపారు. పెండింగ్‌లో ఉన్న కళ్యానలక్ష్మీ,షాదీముభారక్ చెక్కులను పంపిని చేసిన అనంతరంమండల కేంధ్రంలోనిగ్రామపంచాయతి దగ్గర ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గోనిధరఖాస్తులను స్వీకరించను న్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గోని సభను విజయవంతంచేయగలరని ఆయన పేర్కోన్నారు.

## ప్రజా పాలనలో పాల్గొన్న సర్పంచ్ రాములు




ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం.

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 03): అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని సర్పంచ్ రాములు స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ సుందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాములు మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలులోకి తీసుకువచ్చామన్నారు. గ్రామంలో నిజమైన పేదలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ప్రజలంతా తప్పనిసరిగా ప్రజా పాలన దరఖాస్తులను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వార్డ్ నెంబర్లు రామస్వామి నర్సింలు, వసంత రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సింలు, ఎంఏఓ తులసీరామ్, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, మాణిక్యం గౌడ్, ఏవో రాంబాబు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తెగలకు పీఎం జన్మాన్ పథకం

● జిల్లా కలెక్టర్ సి.నారాయణ్ రెడ్డి వెల్లడి ● పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌లో పీఎం జన్మాన్ కింద పొందాల్సిన సౌకర్యాలపై చెంచు కుటుంబాలతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి03)ః గిరిజన తెగల జీవితాలను మెరుగుపరిచేందుకు పిఎం జన్మాన్ పథకం ప్రవేశపెట్టారని జిల్లా కలెక్టర్ సి.నారాయణ్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన పెద్దేముల్ మండల పరిధిలోని చైతన్యనగర్‌లో పీఎం జన్మాన్ కింద పొందాల్సిన సౌకర్యాలపై చెంచు కుటుంబాలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అక్కడి ప్రజలకు జిల్లా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గిరిజన కుటుంబం తమకు కావలసిన మౌలిక సదుపాయాలను పీఎం జన్మాన్ ద్వారా పొందాలన్నారు. ప్రధానమంత్రి జన జాతీయ ఆదివాసీ న్యాయ అభియాన్ ( పీఎం జన్మాన్ ) ద్వారా 11 రకాల ముఖ్యమైన సౌకర్యాలను పొందవచ్చునని ఆయన తెలిపారు. జిల్లాలోని 22 ఆవాసాలలో 776 కుటుంబాలకు ఈ పథకం ద్వారా సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా వ్యక్తిగత సౌకర్యాలు పొందేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. పీఎం జన్మాన్ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సౌకర్యాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామంలో ఇప్పటికీ విద్యుత్తు కనెక్షన్, మంచినీటి కనెక్షన్, పంట రుణాలు పొందని వారి జాబితాలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికి విద్యుత్తు కనెక్షన్ అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డ్ పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 2005 డిసెంబర్ కంటే ముందు పోడు భూములు సాగు చేసుకున్న వారి జాబితాలను సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారిని ఆయన ఆదేశించారు. గ్రామంలో ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి గ్రామాల్లోకి వెళ్లి ఆధార్ ప్రక్రియను చేపట్టాలని ఆయన తహసీల్దార్‌ను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యార్థం కనెక్షన్ ఇవ్వాలని అదేవిధంగా ఎక్కడైనా మరమ్మతులు ఉంటే గ్రామపంచాయతీ పన్ను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో చైతన్య నగర్ సర్పంచ్ పి. లలిత, గిరిజన అభివృద్ధి అధికారి కోటాజి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ డిఈఓ రేణుకా దేవి, డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, వివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి03)ః ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అర్హులకు అందేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పథకాల పట్ల పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళలు 18 సంవత్సరాల నుండి 57 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, అదేవిధంగా ఎలాంటి పెన్షన్లు పొందకుండా ఉన్నవారు మాత్రమే అర్హులని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకొని దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పథకాలకు దరఖాస్తు చేసుకునేవారికి రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. రేషన్ కార్డు అవసరమున్నవారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వంత ఇల్లు లేని వారు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తులు తిరస్కరణకు తావునీయకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డి డబ్ల్యుఓ లలిత కుమారి, ఎంపీడీవో లక్ష్మప్ప, సర్పంచ్ రేగొండి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

## పాల్గొన్న ఎంఈఓ హరిచందర్ నాయక్



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 03)ః మహిళల విద్యాభివృద్ధికి, వారి ఎదుగుదలకు సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని ఎంఈఓ హరిచందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చేన్గోముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మధుసూదన్ ఖాజా మైనోద్దీన్‌ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా షాల్వ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హరిచందర్ నాయక్ మాట్లాడుతూ... భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు మహిళల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెచ్ఎం స్వరూప, స్వప్న లత, విజయలక్ష్మి, పద్మజ,సోనీ బాయ్,హనుమంత రెడ్డి, శ్రీనివాస్,ప్రభాకర్, ఆంజనేయులు, నారాయణ, రామచంద్రయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టి.జీ.వో' స్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ యూనియన్

# క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రులు



క్యాలెండర్‌ను ఆవిషకరిస్తున్న మంత్రి పొగులేటి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జనవరి 03)ః రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ ల చేతుల మీదుగా ఆవిష్కరించిన రాష్ట్ర టి.జీ.వో' స్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ యూనియన్ నూతన 2024 క్యాలండర్, డైరీలు. కార్యక్రమంలో రాష్ట్ర సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.నరహరి రావు, ప్రధాన కార్యదర్శి ఎం.రాంచందర్, ఇతర నాయకులు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ

# సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దాం

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) ః సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దామని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి, అంటరాని ప్రజలకు విద్యనందించిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలోని అంటరానితనానికి, అణచివేతకు, దోపిడికి గురైన ప్రజలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యనందించారన్నారు. వెనుకబడిన, అంటరాని ప్రజల విద్యనందించడం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణప్రసాద్, జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, షాబాద్‌మండల అధ్యక్షులు సిరిసాల సత్యానారాయణ,రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళ్లు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 3): తొలి మహిళా ఉపాధ్యాయురాలు కీ.శే: సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్ట గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ఆమె కృషి చేయడం అభినందనీయం అని కొనియాడారు, ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సామాన్య ప్రజల అభివృద్ధి కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు కానుగుల మహేష్, భర్తకి రాజు, చింతకింది వీరేష్, నిట్టు మహేష్, శేఖర్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాలలో అయ్యప్పస్వామి నామస్మరణతో

# దద్దరిల్లిన మహాపడి పూజ

## పూజలోపాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహే శ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 3): మండలంలోని పెండ్యాల గ్రామంలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప పడి పూజలో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి కృప ,అశీర్వదంప్రతి ఒక్కరి పైన ఉండాలని ప్రార్థించారు.అంతకు ముందు ఇరుముడి పూజలో కార్యక్రమంలో పాల్గొన్నారు.మహాపడి పూజలో పెండ్యాల అయ్యప్ప స్వాములు మంత్రి రాజేష్ , సర్పంచ్ సంధ్యరాజేష్, మల్లేష్,రాజునాయక్,లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్‌కు మెట్రోను పొడగించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 03): ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్-యాదాద్రి వరకు మెట్రోను పొడగించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఘట్‌కేసర్ పట్టణం యంనంపేట్ చౌరస్తాలోని బిజెపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఈస్ట్‌గా పిలవబడే ఉప్పల్, బోడుప్పల్, ఫీర్జాదిగూడ, చెంగిచర్ల, చర్లపల్లి, నాచారం, పోచారం, ఘట్‌కేసర్ ప్రాంతాలు ఐటి కంపెనీలకు నిలయంగా మారిందని, దాదాపు ఇరవై ఐదు వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఇత ర జిల్లాల నుండి సైతం ఉద్యోగాల కోసం లక్షలాది మంది ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. గత ప్రభుత్వంలో మేడ్చల్‌కు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రైన మల్లారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై నిర్లక్ష్యం చూపడం వలన అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి మెట్రోను పొడగించాలని ఎంపిపి కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

## ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహీద్ పూర్ గ్రామంలో సర్పంచ్ లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, ఎంపీడీవో నాగవేణి, ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, కాంగ్రెస్ నాయకులు షర్ఫుద్దీన్, భాస్కర్, సోమలింగం, కృష్ణయ్య, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

## పీఆర్టియు జిల్లా రామేశ్వర్ గౌడ్



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 03): దేశంలో బడుగు బలహీన వర్గాలకు, ముఖ్యంగా స్త్రీలకు చదువు నేర్పించిన ఘనత సావిత్రి బాయి పూలేదే అని పీఆర్టియు టీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లాలోని కీసర మండల పరిషత్ ఆవరణలో ఉన్న సావిత్రి బాయి పూలే విగ్రహానికి పీఆర్టియు టీఎస్ నేతలు సావిత్రి భాయి పూలే 193వ, జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యా యిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె నిమ్న జాతుల అభివృ ద్దికి చేసిన జ్యోతిరావు పూలే సతీమణి అన్నారు. అందుకు మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యపరంగా అభివృద్ధి చెందాలన్నారు. కుల,మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆమె అని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన పూలే తన భర్తతో కలిసి 1848లో పూనేలో మొదటి సారి బాలికల పాఠశాలను ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఆనంద్, కీసర మండల అధ్యక్షులు జేపీఆర్ విట్ఠల్ , ప్రధాన కార్యదర్శి సీహెచ్. యాదగిరి, రాష్ట్ర బాద్యులు వెంకటేశ్వర్లు, వేదవతి, వెంకటేశం, చంద్రారెడ్డి, రవిచంద్ర శేఖర్, ప్రవీణ్, జిల్లా బాద్యులు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, మండల బాద్యులు విజయ శ్రీ, బాలమని, శశిరేఖ, స్వరాజ్యాలక్ష్మి, సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## ముజాహిద్ పూర్ సర్పంచ్ పడగల లక్ష్మీ ఆనంద్



ఎమ్మెల్యే టీఆర్ఆర్‌కు వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్ పడగల లక్ష్మీ ఆనంద్.

కుల్కచర్ల, మేజర్‌న్యూస్ (జనవరి 03): గ్రామీణ ప్రాంతంలోని యువతి యువకులకు జీవనోపాధి కోసం ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముజాహిద్ పూర్ సర్పంచ్ పడగల లక్ష్మి ఆనంద్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటూ ఆమె వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....

కుల్కచర్ల మండలంలో ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు నివసించే ప్రాంతమని ప్రాంతంలో సీతాఫలాలు ఎక్కువ లభిస్తాయని తెలిపారు.సీతపల పండ్ల గుజ్జుతో ఐస్ క్రీమ్ తయారు చేసే యూనిట్ ను ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు.గ్రామీణ మండలమైన మండలంలో అత్యధికంగా ప్రజలందరూ సీతాఫల పండ్లతో జీవనోపాధి పొందుతారని అన్నారు.సీతాఫల పండ్లను నగరాలకు తరలించకుండా ఇక్కడే ఐస్ క్రీమ్ యూనిట్ ఏర్పాటు చేసి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు,పంచాయతీ కార్యదర్శి సంతోష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్. ఆంజనేయులు ముదిరాజ్, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు పెండింగ్ చలాన్లు రాయితీ సమయంలో చెల్లించండి

## వికారాబాద్ సిఐ టంగుటూరి శ్రీను



వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (జనవరి03): రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపునకు రాయితీలు ప్రకటించిందని వికారాబాద్ సిఐ టంగుటూరి శ్రీను బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పోలీసులు ట్రాఫిక్ చలాన్లు కట్టించడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 80% రాయితీ టూవీలర్, త్రి వీలర్ వాహనాలకు 90% రాయితీ, ఆర్టీసీ బస్సులకు 60% రాయితీ హెవీ వాహనాలకు ప్రకటించడం జరిగిందన్నారు. వికారాబాద్ పోలీసులు నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో మీ యొక్క వాహనాలపై గల పెండింగ్ చలాన్లు కట్టి క్లియర్ చేసుకోగలరని కోరారు. కొద్ది రోజులు వంకు మాత్రమే ఉండే ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.చలాన్లపై ఇచ్చిన రాయితీల కాలం ముగిసిన తర్వాత వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉన్నచో వారి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ ఎస్.నారాయణ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి03):పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన తెరువటి నారాయణ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని నారాయన్ రెడ్డి అన్న యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్. నారాయణ రెడ్డి మృతుని కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని కొడుకు నర్సింహులు చేతికి అందజేయడం జరిగింది.మృతుడికి భార్య సాయమ్మ 5 గురు కూతుర్లు, ఇద్దరూ కుమారులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.అంజిలయ్య, టి.నర్సింహులు, ఎం.పాండు, శివారెడ్డి,టి.రాములు,సంగెం చెంద్రప్ప, చాపల వెంకటప్ప,తాడి నరేందర్, బి.శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్‌లో అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 03): పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ పవిత్రమైన కార్యాన్ని 25వ డివిజన్లలో ని స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నివాసంలో మంగళహారతులతో అందించారు. అనంతరం డివిజన్ కాలనీ పెద్దలు,మహిళలు, కాలనీ వాసులతో కలిసి దొంతిరి హరిశంకర్ రెడ్డి పవిత్రమైన అయోధ్య శ్రీరామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. తమకు ఇచ్చిన అక్షింతలను తమ పూజ మందిరంలో పెట్టి పూజించాలని కోరారు.

# ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన... టీఆర్ఎస్ నాయకులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03) :నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉమ్మడి షామీర్ పేట మండల టీఆరెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఎమ్మెల్సీ కవితను కలసి వారికి పుష్ప గుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ కవిత సంతోషం సంతోషం వ్యక్తం చేస్తూ,పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించార వారు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నూనెముంతల రవీందర్ గౌడ్, శేఖర్ చారి, రూరల్ మండలాల యువజన నాయకుడు నీరజ్ గౌడ్, యువజన నాయకులు అర్జున్, అజయ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 03): మండలం లోని తిమ్మారెడ్డిపల్లి బలంపేట్ సుల్తాన్ పూర్ గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల పథకాలు అర్హులైన అందరికీ అందుతాయి అని తహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఎంపీడీవో తిరుమల స్వామి జడ్పిటిసి కోట్ల మైపాల్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ఈనెల ఆరవ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటామని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయకుమార్ ఎంపీడీవో తిరుమల స్వామి జడ్పిటిసి కోట్ల మైపాల్ ఆర్ఐ రవి కిరణ్ ఏవో లావణ్య సర్పంచులు ఎంపీటీసీలు నరసింహ కోటం రాములు ఏపీఎం సాయన్న ఏఈఓ శ్రీపాత్ రెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

- సావిత్రి బాయి పూలె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి
- పులిందర్ గౌడ్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 03): సావిత్రిబాయి పూలే 193 వ జయంతిని బాలంపేట్ పాఠశాలలోని ఘనంగా నిర్వహించరూ. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అవమానాలను అణచివేతను దిక్కరించి మహిళా సాధికారత కోసం కృషి చేసిఅణగారిన వర్గాల ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించిన సామాజిక విప్లవకారిణి భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలొ విద్యార్థులకు వ్యాసరచన పోటీలొ మరియు డ్రాయింగ్, స్పీచ్ లొ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం హెచ్ఎం రాజకుమార్, ప్రధానోపాధ్యాయులు రాజు కుమార్, ఆర్గనైజషన్ అనిల్, ఆశప్ప, దస్తప్ప, ఉపాధ్యాయులు సంజీవ కుమారి, అనిత, భారతి, ఎస్ఎంసి చెర్మన్ అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి తహసిల్దార్ ప్రబులు



చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ ప్రబులు అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని వాల్యా నాయక్ తండ,లింగంపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల చేత దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నేటి నుండి 6 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద బస్వరాజ్, గోబ్రా నాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ నరసింహ నాయక్, బిఆర్ఎస్ యువ నాయకుడు శివకుమార్, గ్రామ సెక్రెటరీ, వార్డు సభ్యులు ,ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03)ః తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్: ఇష్రత్ పిలుపునిచ్చారు. బుధవారం శామీర్‌పేట లోని గురుకుల మహిళ డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపల్ ఇష్రత్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్ర పటానికి ప్రిన్సిపల్ ఇష్రత్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## గాంధీ కాలనీలో ఎక్కువైన కుక్కల బెడద



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు గాంధీ కాలనీలో కుక్కల గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. రోడ్డుపై వెళ్లే వారిపై కుక్కల దాడులకు పాల్పడడంతో కాలనీ వాసులు బయభ్రాంతులకు గురు అవుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. సుమారు 10 నుండి 20 కుక్కల కాలనీలలో పర్యటించడంతో కాలనీ వాసులు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అదికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పార్కు స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడండి

★ సీపీఎం మండల కార్యదర్శి ఎం. నరేష్



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః మండలంలో పార్కు స్థలాలను కాపాడాలని మేడ్చల్ మండల సీపీఎం కార్యదర్శి ఎం. నరేష్ మండల తహసీల్దార్ శైలజకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని రావల్ కోల్ గ్రామంలోని జిపిఆర్ సెక్టార్- 3 లోని పార్కు స్థలాలను కొంతమంది కబ్జా చేసి ఇతరులకు యదేచ్ఛగా అమ్ముతున్నప్పటికి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని ఆయన స్పష్టం చేశారు. పార్కు స్థలాలను ఖబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్క్ స్థలాలను కాపాడాలని అక్కడి వెంచర్ లొ ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ శైలజకు విజ్ఞప్తి చేసినట్లు నరేష్ చెప్పారు. అదేవిధంగా పార్కు స్థలాలను వెంటనే గుర్తించి, బౌండరీ ఏర్పాటు చేసి కబ్జాలకు గురి కాకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. పార్కు స్థలాలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహసీల్దార్ శైలజ తెలియజేసినట్లు నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎక్కలదేవి కొమురయ్య, రమేష్,నాయకులు నర్సింగ్ రావు, నరసింహ, బీర్ల శేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి 193వ జయంతి వేడుకలు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 03)ః యుపిఎస్ మల్లేపల్లి పాఠశాల యందు సావిత్రిబాయి 193 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే సేవలను స్మరిస్తూ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు అయినా సి. స్వాతిని పాఠశాల బృందం సన్మానించారు. అదేవిధంగా మల్లేపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం యువకులు సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పలకలు,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సక్రియ నాయక్, రవీందర్, రవికుమార్, సోమ్లా నాయక్, శ్రీశైలం, స్వాతి మేడం మల్లేపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంజి, నర్సింలు, యాదయ్య, పరశురాం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## శరణు ఘోషతో మారు మ్రోగిన మరికల్



చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంతో గ్రామం మొత్తం అయ్యప్ప నామస్మరణతో మరుమ్రోగింది.మరికల్ గ్రామంలో అనిల్ అయ్యప్ప స్వామి ఇంటి ఆవరణలో నవాబ పేట వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ అడుతూ ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు.దీంతో గ్రామమంతా అయ్యప్ప నామస్మరణతో మరుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కృష్ణాజి, పురుషోత్తం, చెన్నయ్య, అయ్యప్ప స్వాములు గిరి, నవీన్, మహేష్, అయ్యప్ప అద్భుత సేవాసమితి సభ్యులు, నవపేట్ అయ్యప్ప స్వాములు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించిన వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతా భాగ్యరెడ్డిలు కలిసి ప్రజల నుండి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో ఎంపీపీ స్థానిక సర్పంచ్ తో కలిసి దరఖాస్తులను పరిశీలించినట్లు తెలియజేశారు. ప్రజా పాలన కేంద్రానికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు సహకరించాలని సిబ్బందికి ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గౌస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జే.పద్మావతి, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూరులో 485 పెండింగ్ చాలన్ల మీద రూ. 37 వేలు వసూళ్లు

★ టౌన్ సిఐ రాజేందర్ రెడ్డి వెల్లడి



తనిఖీల్లో చలాన్లు కట్టిస్తున్న టౌన్ సీఐ రాజేందర్ రెడ్డి

తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 03)ః తాండూరులో 485 పెండింగ్ చాలన్ల మీద రూ. 37320 వసూళ్లు చేయడం జరిగిందని టౌన్ సిఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం తాండూర్ పట్టణం లోని పోలీసులు పెడింగ్ చాలన్లను కట్టాల్సిందిగా తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా ఒకే రోజు 485 పెండింగ్ చలాన్లను కట్టించడం జరిగిందన్నారు. 485 చలాన్ల మీద డిస్కౌంట్ పోగా రూ. 37320 చలాన్ల రూపంలో కట్టించినట్లు తెలిపారు. ఇట్టి డిస్కౌంట్ ను వినియోగించుకొని తమ తమ వాహనాలపై ఉన్నటువంటి పెండింగ్ చలాన్లను పూర్తి చేసుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు.

## కీసరగుట్ట ఆలయ నూతన చైర్మన్‌గా తటాకం నాగలింగం శర్మ



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 03)ః కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా తటాకం నాగలింగం శర్మ బాధ్యతలు చేపట్ట నున్నారు. ఈనెల ఆరవ తేదీ శనివారం నాడు వేద పండితుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు ఆలయ చైర్మన్ గా ఉన్న తటాకం రమేష్ శర్మ పదవి కాలం పూర్తి కావడంతో వంశ పారంపర్యంగా చేపట్టే చైర్మన్ బాధ్యతలు ఈసారి నాగలింగం శర్మను వరించింది.